www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 4 మార్చి 2025

5

ఏలూరు

అభయ రక్షక దళ సభ్యుల గస్తీ

ప్రజాశక్తి - ఏలూరు స్పోర్ట్స్

మహిళల సేవ కోసమే తామున్నామని అభయ రక్షక దళం మహిళల్లో చైతన్యం నింపుతూ వారికి భరోసా కల్పిస్తుంది. జిల్లావ్యాప్తంగా సోమవారం అభయ రక్షక దళం ఆయా పోలీస్ స్టేషన్ల పరిధిలో గస్తీలు నిర్వహించింది. ప్రజలకు, మహిళలకు, విద్యార్థులకు సైబర్ నేరాలు, మహిళల భద్రత, ఆత్మరక్షణ వంటి వాటిపై అవగాహన కల్పించారు. సమాజంలో మహిళలను చైతన్యపరిచేందుకు పూర్తిస్థాయిలో అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నామని అభయ రక్షక దళ సభ్యులు తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలు చోటు చేసుకున్నా, మహిళలు ఆపదలో ఉన్నా వెంటనే 955035100 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా సమాచారాన్ని ఇస్తే సహాయం అందుతుందని వారు తెలిపారు. వెల్ఫేర్ హాస్టళ్ల విద్యార్థినులకు ప్రత్యేక అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేశారు.

బ్యాలెట్లను కట్టలు కడుతున్న సిబ్బంది

కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ వెట్రిసెల్వి, జెసి ధాత్రిరెడ్డి

సర్వత్రా ఉత్కంఠ

- కొనసాగుతున్న పట్టభద్రుల ఓట్ల లెక్కింపు
- 8 గంటలకు 50 ఓట్ల చొప్పున కట్టలు కట్టడం పూర్తి
- పోలైన పోస్టల్ ఓట్లు 243లో 201 చెల్లుబాటు
- మొదటిరౌండ్ నుంచి ఆధిక్యంలో రాజశేఖరం
- తెల్లవారుజామున 5 గంటలకు 3 రౌండ్లలో 32 వేలకుపైగా మెజార్టీ

స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులు తీసుకొస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి - ఏలూరు ప్రతినిధి, అర్బన్

తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికల ఓట్ల లెక్కింపు ఉత్కంఠ రేపుతోంది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ మందకొడిగా సాగడంతో టిడిపి, పిడిఎఫ్ నేతలు, కార్యకర్తల్లో టెన్షన్ నెలకొంది. సోమవారం ఉదయం ఏడు గంటలకు సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో అభ్యర్థులు, ఏజెంట్ల సమక్షంలో స్ట్రాంగ్‌రూమ్‌లను తెరిచారు. బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ గదిలోకి చేర్చి ఉదయం ఎనిమిది గంటలకు లెక్కింపు ప్రక్రియను చేపట్టారు. మొత్తం 28 టేబుల్స్ ఏర్పాటు చేయగా ప్రతి రౌండ్‌లోనూ 10 నుంచి 13 వేల ఓట్లకు సంబంధించి కట్టలు కట్టడం ప్రారంభించారు. చెల్లుబాటు, చెల్లుబాటు కానివాటితో సంబంధం లేకుండా 50 ఓట్ల చొప్పున కట్టలుగా కట్టారు. పట్టభద్రుల నియోజకవర్గంలో మొత్తం 35 మంది అభ్యర్థులు బరిలో ఉండగా 2,18,902 ఓట్లు పోలయ్యాయి. ఉదయం ఎనిమిది గంటలకు మొదలుపెట్టిన కట్టలు కట్టే ప్రక్రియ రాత్రికి 17 రౌండ్లలో పూర్తయ్యింది. ఆ తర్వాత ప్రాధాన్యతా ఓట్ల క్రమంలో లెక్కింపు ప్రక్రియను అధికారులు చేపట్టారు. మంగళవారం సాయంత్రానికి పూర్తిస్థాయిలో లెక్కింపు పూర్తయ్యే అవకాశాలు ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియలో మూడు షిఫ్టులుగా మొత్తం 700 మంది సిబ్బంది పాల్గొంటున్నారు. జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి, డిఆర్ఒ విశ్వేశ్వరరావు, ఇతర జిల్లా అధికారులు నిరంతరం కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారు. సిఆర్ఆర్ ఇంజినీరింగ్ కాలేజ్ మొత్తంగా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతిఒక్కరినీ తనిఖీ చేసి పాసులు ఉన్నవారిని మాత్రమే లోపలికి పంపించారు.

కృష్ణా, గుంటూరు స్థానంలో వేగంగా.. ఇక్కడ ఆలస్యంగా..

కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎంఎల్‌సి ఎన్నికలు జరిగాయి. అక్కడ సైతం సోమవారం ఉదయం ఎనిమిది గంటలకు ఓట్ల లెక్కింపు మొదలైంది. అక్కడ 25 మంది అభ్యర్థులు బరిలో ఉండగా దాదాపు 3.40 లక్షల ఓట్లు పోలయ్యాయి. అక్కడ ఓట్ల లెక్కింపు వేగంగా జరగడంతో సాయంత్రం ఐదు గంటల నుంచి రౌండ్లవారీగా ఫలితాలు ప్రకటించడం ప్రారంభమైంది. ఇక్కడ మాత్రం కట్టలు కట్టడానికే దాదాపు 12 గంటల సమయం పట్టింది. దీంతో అక్కడ వేగంగా జరగడానికి, ఇక్కడ ఆలస్యం జరగడానికి కారణాలు ఏమిటని ప్రశ్నలు అందరినీ తొలిచేశాయి. కౌంటింగ్ ప్రక్రియ మందకొడిగా సాగుతుందనే విమర్శలు వెల్లువెత్తాయి. రాత్రి ఎనిమిది గంటల తర్వాత కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమవ్వడంతో ఏజెంట్లు, అభ్యర్థులు కొంత ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 28 టేబుల్స్ ఉండగా ప్రతి రౌండ్‌కూ టేబుల్‌కు వెయ్యి చొప్పున 28 వేల ఓట్లు లెక్కించనున్నారు. మొత్తం ఎనిమిది రౌండ్లలో పూర్తిస్థాయి ఫలితం వెలువడనున్నట్లు అధికారులు చెబుతున్నారు. పూర్తిస్థాయి ఫలితం వచ్చేటప్పటికి సమయం ఎక్కువ పట్టే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

పోస్టల్ ఓట్లు 201 చెల్లుబాటు

పోస్టల్ ఓట్లకు సంబంధించి 408 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా 243 మందే తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇందులో 201 ఓట్లు చెల్లుబాటయ్యాయి. 42 ఓట్లు చెల్లుబాటు కానివిగా తేల్చారు. ఎంఎల్‌సి ఎన్నికల పోలింగ్‌లో దాదాపు 27 వేల మంది ఉద్యోగులు, మూడు వేలకు మందికిపైగా పోలీసులు పాల్గొన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఓటు హక్కు ఉన్న ప్రతిఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకోవాల్సి ఉంది. అయితే కేవలం 243 మందే ఓటు హక్కు వినియోగించుకోవడం చర్చనీయాంశమైంది.

టిడిపి, పిడిఎఫ్ నేతల్లో ఉత్కంఠ.

గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో టిడిపి, పిడిఎఫ్ నేతల్లో ఉత్కంఠ నెలకొంది. గెలుపుపై ఎవరి అంచనాలు వారు వేస్తున్నారు. ఎవరికివారు గెలుపుపై ధీమాగా ఉన్నారు. తొలి రెండు, మూడు రౌండ్లలో ఫలితాన్ని బట్టి ఎవరు గెలుస్తారనేది అంచనాకు వచ్చే అవకాశం ఉంది. టిడిపి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం, పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు కౌంటింగ్ హాలులోనే ఉన్నారు.

మొదటి రౌండ్ నుంచి ఆధిక్యం

టిడిపి అభ్యర్థి రాజశేఖరం మొదటి రౌండ్ నుంచి ఆధిక్యంలో ఉన్నారు. మొదటి రౌండ్‌లో సమీప ప్రత్యర్థి పిడిఎఫ్ అభ్యర్థిపై 10,688 ఓట్ల మెజార్టీ సాధించగా, రెండో రౌండ్‌లో 10,791 ఓట్ల మెజార్టీ సాధించారు. మూడో రౌండ్ పూర్తయ్యేసరికి 32 వేలకుపైగా ఆధిక్యంలో టిడిపి అభ్యర్థి 32 వేలకుపైగా మెజార్టీ సాధించడం విశేషం. కట్టలు కట్టడం ఆలస్యమైనా లెక్కింపు చురుగ్గా సాగుతుండటంతో మంగళవారం సాయంత్రానికి తుది ఫలితం వచ్చే అవకాశం ఉంది.

స్ట్రాంగ్‌రూమ్ తెరుస్తున్న సిబ్బంది

కౌంటింగ్ హాల్లో అభ్యర్థుల తరపు ఏజెంట్లు

బ్యాలెట్ బాక్సులు ఓపెన్ చేసి బ్యాలెట్లు తీస్తున్న సిబ్బంది

కౌంటింగ్ హాలులో పిడిఎఫ్ అభ్యర్థి డి.వి.రాఘవులు

స్కూల్ వద్ద బైఠాయించిన విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు

తరగతులు తరలించొద్దు

డిప్పకాయలపాడు యుపి స్కూల్ వద్ద కొనసాగిన ఆందోళన

ప్రజాశక్తి - కొయ్యలగూడెం

కొత్తగా ప్రవేశపెట్టిన క్లస్టర్ పాఠశాల విధానంలో భాగంగా డిప్పకాయలపాడు యుపి స్కూల్ నుంచి 6, 7, 8 తరగతులను కన్నాపురం జెడ్‌పి హైస్కూల్‌కు తరలించడాన్ని నిరసిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామస్తులు పాఠశాల వద్ద చేపట్టిన ఆందోళన సోమవారం రెండో రోజు కొనసాగింది. తరగతుల తరలింపు వల్ల సుమారు 102 మంది విద్యార్థులకు ఇబ్బందికరంగా ఉందని, అదీ బాలికలు ఎక్కువ మంది ఉన్నారని తల్లిదండ్రులు వాపోతున్నారు. డిప్పకాయపాడు పాఠశాలను హైస్కూల్‌గా చేయాలని కోరుతున్నా పట్టించుకోకుండా ఎలిమెంటరీ పాఠశాలగా మార్చడం ఎంతవరకూ న్యాయమని ప్రశ్నించారు. ఇప్పటికే పదో తరగతి విద్యార్థులు సుమారు 40 మంది కన్నాపురం వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఎనిమిదో తరగతి వరకూ చదువుకుని తర్వాత మానేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తాజా నిర్ణయంతో ఐదో తరగతితోనే చదువులు ముగిస్తారని వాపోయారు. డిప్పకాయలపాడు యుపి పాఠశాలకు బిల్లిమిల్లి, కిచ్చప్పగూడెం, తంగెళ్లగూడెం, డిప్పకాయలపాడులో గొల్లగూడెం, హరిజనవాడ నుంచి విద్యార్థులు వస్తున్నారు.

ప్రతిపాదిస్తే ప్రభుత్వానికి పంపుతాం

జె.సురేష్‌బాబు, ఎంఇఒ

డిప్పకాయలపాడు యుపి పాఠశాలను హైస్కూల్‌గా అప్‌గ్రేడ్ చేయాలని ఎస్‌ఎంసి సభ్యులు ప్రతిపాదనలు ఇస్తే పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. అక్కడి పరిస్థితుల ఆధారంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం.

ఇంటర్ సెకండియర్ పరీక్షలు ప్రారంభం

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. జిల్లావ్యాప్తంగా 55 కేంద్రాల్లో ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు జరిగిన తెలుగు, సంస్కృతం, హిందీ, ఉర్దూ పరీక్షలకు మొత్తం 14,319 మందికి 13,964 మంది హాజరవ్వగా 355 మంది గైర్హాజరయ్యారు. 98 శాతం హాజరు నమోదైంది. వీరిలో సాధారణ విద్యార్థులు 12,511 మందికి 12,274 మంది హాజరవ్వగా 237 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్యా విభాగంలో 1,808 మందికి 1,690 మంది హాజరవ్వగా 118 మంది గైర్హాజరయ్యారు. 93 శాతం హాజరు నమోదైంది. జిల్లాలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షలు ప్రశాంతంగా జరిగినట్లు ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి కె.యోహాన్ తెలిపారు.

'చింతలపూడి' మట్టి మాయం..!

కొల్లగొడుతున్న మాఫియా

ప్రజాశక్తి - జీలుగుమిల్లి

తరిగిపోతున్న చింతలపూడి కాల్వ గట్టు

మండలవ్యాప్తంగా మట్టి మాఫియా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ పెద్దపెద్ద కొండల్లాంటి గట్లను కూడా మాయం చేసేస్తున్నారు. కొంతకాలంగా చింతలపూడి ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనులు నిలిచిపోయాయి. అప్పట్లో తవ్విన కాల్వ గట్లు మట్టి మాఫియాకు కాసులు కురిపిస్తున్నాయి. మట్టి మాఫియా ఇష్టానుసారంగా రాత్రీ పగలు తేడా లేకుండా తవ్వకాలు సాగిస్తూ మట్టిని తరలించేస్తున్నారు. ఈ మట్టి వ్యాపారంతో మాఫియా లక్షలు గడిస్తోందంటే అతిశయోక్తి కాదు. రోడ్డు పనులు చేపడుతున్న కాంట్రాక్టర్లు మార్జిన్లు పూడ్చేందుకు ఇదే మట్టిని తరలించుకుపోతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు ఎవరూ కన్నెత్తి చూడకపోవడం గమనార్హం. రెవెన్యూ వ్యవస్థ అంతా ఇన్‌ఛార్జుల ఏలుబడిలో ఉండటంతో పట్టించుకోవడం లేదనే విమర్శలు విన్పిస్తున్నాయి. ఇలాగే వదిలిస్తే ఈ వేసవిలోనే కాల్వ గట్లన్నీ కనుమరుగయ్యే ప్రమాదం ఉందని పలువురు హెచ్చరిస్తున్నారు. దీనిపై సంబంధిత అధికారులు ఎలా స్పందిస్తారో వేచిచూడాలి.

పీసా కమిటీ ఆమోదంతో పనులు చేపట్టాలి

ఎంపిడిఒకు సభ్యుల వినతి

ప్రజాశక్తి - పోలవరం



వినతి అందిస్తున్న పీసా కమిటీ సభ్యులు

గిరిజన గ్రామాల్లో పీసా కమిటీ ఆమోదంతోనే అధికారులు నిర్ణయాలు తీసుకోవాలని పీసా కమిటీ సభ్యులు ఎంపిడిఒ శ్రీనివాసరావుకు సోమవారం వినతిపత్రం అందించారు. కొండ్రుకోట పంచాయతీలో ఇటీవల పీసా కమిటీ ఎన్నికైందని తెలిపారు. అయితే ఆ గ్రామ పంచాయతీ అధికారులుగాని, ప్రభుత్వంగాని పీసా కమిటీ ఆమోదంతోనే నిర్ణయాలు అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ పీసా కమిటీల ప్రాధాన్యత, హక్కుల గురించి తెలియజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీసా కమిటీ ఉపాధ్యక్షులు పూనెం చిన్న బుచ్చన్న దొర, పాయం శ్రీను, ముచ్చిక రంజిత్ కుమార్ దొర, పి.గంగాధర్ రావు, టి.విద్యాసాగర్ పాల్గొన్నారు.

కోకో గింజలకు మద్దతు ధర ఇవ్వాలని 6న ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

కోకో గింజలను అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కొనుగోలు చేయాలని, కిలో గింజలకు రూ.900 ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 6న ఉదయం 10 గంటలకు కోకో రైతుల 'చలో ఏలూరు', కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు ఎపి కోకో రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు ప్రకటించారు. సోమవారం విజయరాయిలోని కోకోనట్ గ్రోయర్స్ అసోసియేషన్ కార్యాలయం వద్ద కోకో రైతుల చలో కలెక్టరేట్, ధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎపి రైతుసంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో 50 వేల ఎకరాలలో కొబ్బరి, ఆయిల్‌పామ్ అంతర పంటగా కోకో సాగు ఉందని, ఏలూరు జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధిక విస్తీర్ణం సాగు ఉందని తెలిపారు. రూ.వేలకు వేలు పెట్టుబడి పెట్టి ఎంతో కష్టపడి రైతులు కోకో గింజలు ఉత్పత్తి చేస్తున్నారని చెప్పారు. గత సంవత్సరం అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో కోకో గింజలకు రూ.వెయ్యి వరకు ధర వచ్చిందన్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్‌లో కిలో కోకో గింజలకు రూ.900 వరకు ధర ఉన్నా ప్రస్తుతం కోకో గింజలు కొనుగోలు కంపెనీలు ఆ ధర చెల్లించడం లేదని, పాత, కొత్త గింజల పేరుతో కోకో రైతులను కంపెనీలు ఇబ్బందులు గురి చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కంపెనీలు సిండికేట్‌గా మారి కిలో కోకో గింజలకు రూ.500 నుండి రూ.650 వరకు ధర ఇస్తున్నాయని, ఇది దారుణమని విమర్శించారు. ఇంతకు ముందు లేనివిధంగా గ్రేడింగ్ విధానం తీసుకొచ్చి రైతులను ఇబ్బందులు పెడుతున్నారని, కోకో గింజల కొనుగోలు సందర్భంగా ఎటువంటి నాణ్యతా ప్రమాణాలు నిర్ణయించలేదన్నారు. కంపెనీలు చెప్పిన విధంగా కోకో గింజలను రైతులు తయారు చేస్తున్నారని చెప్పారు. కోకో గింజల ధర పెరిగిన తర్వాత కౌలు రేట్లు పెరిగాయని, ఇటీవల ఎరువుల ధరలు, కూలీ ఖర్చులు పెరిగాయని వివరించారు. అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుగుణంగా కోకో గింజలు కొనుగోలు చేయకపోవడంతో కోకో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం రైతులు వద్దే గింజలు నిల్వ ఉన్నాయని, కంపెనీలు సక్రమంగా కొనుగోలు చేయడం లేదని అన్నారు. రైతుల వద్ద ఉన్న కోకో గింజల నాణ్యత తగ్గే ప్రమాదం ఉందన్నారు. ఫలితంగా కోకో రైతులం తీవ్రంగా నష్టపోతారని, ప్రభుత్వం, అధికారులు వెంటనే జోక్యం చేసుకొని కోకో రైతులకు న్యాయం చేయకపోతే కంపెనీల మోసాలకు గురై పెద్ద ఎత్తున నష్టపోయి అప్పుల పాలై ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఈ నెల 6న ఏలూరు కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాకు రైతులు పెద్దసంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో ప్రాంతీయ కొబ్బరి రైతుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు బొల్లు రామకృష్ణ, ఎపి కోకోరైతుల సంఘం నాయకులు కోనేరు సతీష్, రాపర్ల తేజకృష్ణ, వట్టికూటి రామవతారం, నీలం మల్లికార్జున రావు, గుదిబండి రమేష్‌రెడ్డి, డి.నాగరాజు, కె.గోపాలరెడ్డి, డి.శ్రీనివాస్, పులగం సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

కూలీల ఆటో బోల్తా

20 మందికి గాయాలు

నలుగురు పరిస్థితి ఆందోళనకరం

బోల్తా పడిన ఆటో



నూజివీడు ఆసుపత్రిలో క్షతగాత్రులు

సంఘటనా స్థలంలో మంత్రి పార్థసారధి

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని ఆర్‌ఆర్‌పేటలో కూలీలతో వస్తున్న ఆటో అదుపు తప్పి బోల్తా పడిన ఘటనలో 20 మందికి గాయాలయ్యాయి. వీరిలో నలుగురి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. పట్టణ పరిధిలోని ఉషోదయ ఎంటర్‌ప్రైజెస్‌లో పని ముగించుకుని సోమవారం మధ్యాహ్నం మహిళా కూలీలు ఆటోలో వెలమపేటకు బయల్దేరారు. వీరు ప్రయాణిస్తున్న ఆటో ఆర్‌ఆర్‌పేట వద్దకు వచ్చేసరికి ముందున్న వాహనాన్ని తప్పించబోయి బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటోలో ఉన్న 20 మంది గాయాలపాలయ్యారు. వీరిని హుటాహుటీన 108 అంబులెన్స్‌లో నూజివీడు ఏరియా ఆసుపత్రికి తరలించారు, వీరిలో గేదెల వెంకటలక్ష్మి (50), మారగాని ఆదిలక్ష్మి (38), సబ్బవరపు వరలక్ష్మి (40), ఆటో డ్రైవర్ వైకుంఠపు అప్పలనాయుడు (40) పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స నిమిత్తం విజయవాడ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన 16 మంది నూజివీడు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

ప్రమాదం జరిగిన సమయంలో అటుగా వెళ్తున్న రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారధి అక్కడ ఆగి క్షతగాత్రులను హుటాహుటీన ఆసుపత్రికి తరలించే చర్యలు చేపట్టారు. కొంత మందిని 108 అంబులెన్స్‌లో, మరికొంత మందిని తన కాన్వాయ్‌లోని వాహనాల్లో ఆసుపత్రికి తరలించారు.

ఆప్కాస్‌ను రద్దు చేయొద్దని 5న విజయవాడలో ధర్నా

ప్రజాశక్తి - ఏలూరు అర్బన్

రాష్ట్రంలోని 123 మున్సిపాల్టీల్లో పనిచేస్తున్న పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన 48 వేల మంది కార్మికులను ఆప్కాస్ నుండి తొలగించి ప్రయివేట్ ఏజెన్సీలకు అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ, కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల ఐదో తేదీన విజయవాడ అలంకార్ సెంటర్‌లోని ధర్నాచౌక్‌లో చేపట్టనున్న మహాధర్నాలో కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.సోమయ్య కోరారు. సోమవారం స్థానిక పవర్‌పేటలోని సిఐటియు కార్యాలయంలో జరిగిన యూనియన్ నగర కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేస్తామన్న హామీని తుంగలో తొక్కి లక్షలాది మంది కార్మికులను దగా చేసిందని, టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ ఉద్యోగాలు పర్మినెంట్ అవుతాయని, టైమ్‌స్కేల్ ఇస్తారని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో అందుకు అనుగుణంగా తీర్మానిస్తుందని కార్మికులు ఆశించారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కార్మికుల ఆశలను నెరవేర్చకపోగా పొరుగు సేవల సిబ్బందికి గుడ్డిలో మెల్లగా ఉన్న ఆప్కాస్‌ను కూడా రద్దు చేసి లక్ష మంది కార్మికుల జీవితాలను ప్రయివేట్ ఏజెన్సీలకు కట్టబెట్టాలని నిర్ణయిస్తూ కార్మికులకు తీరని ద్రోహం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి కార్మికుల మనోభావాలను దెబ్బతినకుండా చూడాలని సోమయ్య కోరారు. డిమాండ్ల పరిష్కారం కోసం ఈ నెల ఐదో తేదీన విజయవాడలో చేపట్టే ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సమావేశానికి యూనియన్ అధ్యక్షులు లావేటి కృష్ణారావు అధ్యక్షత వహించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.జాన్‌బాబు మాట్లాడగా ఎ.హనుమంతరావు, బంగారు వెంకటేశ్వరరావు, ఎం.గోపి, నక్కా భాగ్యలక్ష్మి, టి.సత్యవతి, బంగారు సీత తదితరులు పాల్గొన్నారు.

లైన్‌మేన్ మణికంఠకు ఉత్తమ సేవా అవార్డు

ప్రజాశక్తి - ఉంగుటూరు

నారాయణపురం జెఎల్ఎంకు ఉత్తమ అవార్డు దక్కింది. ఎపిఇపిడిసిఎల్ పరిధిలో ప్రతి ఏటా మార్చి నాలుగో తేదీన లైన్‌మ్యాన్ దివాస్ పేరిట ఉత్తమమైన పనితీరు కనబరిచిన లైన్‌మ్యాన్లు, ఉద్యోగులను ప్రభుత్వం సత్కరిస్తోంది. ఈ క్రమంలో భాగంగా ఏలూరు సర్కిల్‌లో 14 మంది లైన్‌మ్యాన్లను ప్రభుత్వం ఉత్తమ సేవకులుగా గుర్తించింది. ఉంగుటూరు మండలంలోని నారాయణపురం జూనియర్ లైన్‌మ్యాన్ బి.మణికంఠకు అవార్డు దక్కింది. ఈ నారాయణపురం విద్యుత్ సబ్‌స్టేషన్ ఎఇ శ్రీరామ్, సబ్ ఇంజినీర్, ఇతర అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపురం లైన్‌మ్యాన్ దుర్గారావు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో ఆగిరిపల్లి విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఈ నెల 1, 2వ తేదీల్లో గన్నవరం ఎన్‌టిఆర్ పశువైద్య కళాశాల క్రీడా ప్రాంగణంలో హీల్, హెచ్‌సిఎల్ సంయుక్తంగా నిర్వహించిన జిల్లా స్థాయి కబడ్డీ పోటీల్లో ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి కబడ్డీ ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నట్లు ప్రధానోపాధ్యాయులు పి.పుష్పలత తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం ఆగిరిపల్లి జెడిపి స్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజేతలను, వారికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులను ఆమె అభినందించారు. వ్యాయామ ఉపాధ్యాయులు ఎస్.శివనాగేంద్రరావు, ఎస్.సుగుణరావు, ఎస్.ఉమామహేశ్వర్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

డివిజన్ స్థాయిలో ఈదర విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

నూజివీడులోని శారదా ఇంజనీరింగ్ కళాశాలలో డివిజన్ స్థాయిలో సోమవారం నిర్వహించిన బాలోత్సవ్ కార్యక్రమంలో మండల పరిధిలోని ఈదర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కోలాటం సీనియర్స్ విభాగంలో ప్రథమస్థానం సాధించి బంగారు పతకం సాధించడమే కాకుండా పద్య పఠనం, కథారచన, వ్యాస రచన క్విజ్‌లో విజయ దుందుభి మోగించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.శారద తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులను గ్రామ సర్పంచ్ దొండపాటి ఏసమ్మ, ఎస్ఎంసి ఛైర్మన్ కంచర్ల అంజయ్య, ప్రధానోపాధ్యాయులు సందెపోగు శారద, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

ఎన్నికైన ఉపాధి శిక్షణ అధికారుల నూతన కార్యవర్గం

ఉపాధి శిక్షణ అధికారుల కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఆంధ్రప్రదేశ్ ఉపాధి శిక్షణ అధికారుల సంఘం అధ్యక్షుడిగా మండల పరిధిలోని ఎన్ఆర్ఐ కళాశాలలో ప్లేస్‌మెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న డాక్టర్ ఎన్.వి.సురేంద్రబాబు నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ నెల ఒకటో తేదీన విశాఖపట్నంలో జరిగిన కార్యక్రమంలో 25పైగా బహుళజాతి సంస్థల కార్పొరేట్ హెచ్ఆర్‌లు, 250 మంది ఉపాధి శిక్షణ అధికారుల సమక్షంలో జరిగిన జనరల్ బాడీ ఎలక్షన్‌లో నూతన అధ్యక్షుడిగా పోతవరపు ఎన్.వి.సురేంద్రబాబు, ఉపాధ్యక్షుడిగా లెండి కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ జె.ప్రకాష్‌బాబు, కార్యదర్శిగా క్యాంపస్ కళాశాల ప్లేస్‌మెంట్ డైరెక్టర్ వి.జగదీష్, కోశాధికారిగా కెబిఆర్ కళాశాల డైరెక్టర్ పివిఎల్.మాధవరావు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని పలువురు అభినందించారు.

ఘనంగా ప్రపంచ వినికిడి దినోత్సవం

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి వద్ద సోమవారం ప్రపంచ వినికిడి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఆర్.నరేంద్రసింగ్ మాట్లాడుతూ జ్ఞానేంద్రియాల్లో చెవులు కూడా ఎంతో ముఖ్యమైనవన్నారు. వినికిడి లోపాలను ముందుగానే గుర్తిస్తే సకాలంలో వైద్య సేవలు అందించడం సాధ్యమవుతుందన్నారు. చెవులు, కర్ణభేరి పట్ల ప్రజలు శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. చెవుల ప్రాధాన్యత, కర్ణభేరిని సంరక్షించుకునే తీరు సోదాహరణంగా వివరించారు.

ఇంటర్ పరీక్షలకు 109 మంది హాజరు

ప్రజాశక్తి - ముదినేపల్లి

ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షలు సోమవారం ముదినేపల్లిలో ప్రశాంతంగా జరిగాయి. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన పరీక్షలకు 112 మందికి 109 మంది హాజరయ్యారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ మూర్తి తెలిపారు. ముదినేపల్లిలోని విఆర్, వికాస్ ప్రయివేట్ కళాశాలల విద్యార్థులతో పాటు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇక్కడ పరీక్షలు రాస్తున్నారు. పరీక్షాకేంద్రాన్ని ప్రత్యేకాధికారి బి.ప్రభాకరరావు తనిఖీ చేశారు.

102 మంది హాజరు

కలిదిండి : ఇంటర్ ద్వితీయ సంవత్సరం తొలి రోజు జరిగిన తెలుగు, సాంస్క్రిట్ పరీక్షకు 102 మంది విద్యార్థులు హాజరైనట్లు ఎగ్జామినేషన్ చీఫ్ సూపరింటెండెంట్ నంబూరి గోపాలకృష్ణంరాజు తెలిపారు. మొత్తం 106 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా వారిలో నలుగురు గైర్హాజరయ్యారన్నారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం తొలి రోజు తెలుగు, సాంస్క్రిట్ పరీక్షకు 96 శాతం విద్యార్థులు పరీక్షలు రాసినట్లు నంబూరి గోపాలకృష్ణంరాజు తెలిపారు.

నేరాలు - ఘోరాలు

మినుము పైరు దగ్ధం

ప్రజాశక్తి - ముదినేపల్లి

మినుము పైరు దగ్ధమైన ఘటన మండలంలోని వణుదుర్రులో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన ఎండ్రపాటి శివనాగమణి అనే మహిళ కౌలు రైతు ఎకరంన్నర పొలంలో మినుము పైరు సాగు చేసింది. నాలుగు రోజుల క్రితం పైరు తీతలు తీసి నూర్చేందుకు ఆదివారం పొలంలో గుట్టలుగా వేసింది. సోమవారం సాయంత్రం గుర్తుతెలీని వ్యక్తులు మినుము పైరు గుట్టలకు నిప్పంటించారు. దీంతో పంటకాలి బూడిదైంది. రూ.50 వేల పంట నష్టం జరిగినట్లు బాధితురాలు శివనాగమణి తెలిపింది.

ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

భీమడోలు : మండల కేంద్రమైన భీమడోలులోని ఎరువులు దుకాణాల్లో వ్యవసాయ, రెవెన్యూ అధికారులు సోమవారం తనిఖీలు నిర్వహించారు. తనిఖీలకు కైకలూరు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆర్.గంగాధరరావు నేతృత్వం వహించారు. వీరికి భీమడోలు వ్యవసాయాధికారి ఉషారాణి, గ్రామ సచివాలయం-1 వ్యవసాయ సహాయకులు రూపా దేవి, గ్రామ రెవెన్యూ అధికారులు వినయ్, వీర ప్రతాప్ సహకారం అందించారు. సత్యదుర్గా ట్రేడర్స్ దుకాణంపై నిర్వహించిన తనిఖీల సందర్భంగా బిల్లులు లేకుండా 367 ఎరువుల బస్తాల అమ్మకం జరిగినట్లు గుర్తించారు. స్టాక్ నిల్వలు రికార్డుల్లో నమోదు చేయకపోవడం, ఇ-పాస్ అమ్మకాల్లో లోపాలు ఉన్నట్లు తెలిపారు. స్టాక్ బోర్డులో ఎరువుల నిల్వలు, వాటి ధరలు ప్రదర్శించకపోవడంతో కేసు నమోదు చేసినట్లు వ్యవసాయాధికారి తెలిపారు. ఎరువుల నమూనాలను పరీక్షలకు పంపామని, దుకాణంలో నిల్వ ఉన్న రూ.32,700 విలువైన 126 యూరియా బస్తాలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

మహిళను కొట్టిన కేసులో నిందితుడికి జరిమానా

మండవల్లి : సరిహద్దుల తగాదాలో మహిళను కొట్టి గాయపరిచిన కేసులో నిందితుడికి జూనియర్ సివిల్ జడ్జి ఎం.శివకిరణ్ రూ.ఐదు వేలు జరిమానా విధించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని అయ్యవారి రుద్రవరానికి చెందిన కరేటి భీముడు, గోపర్తి రమాదేవిల మధ్య స్థలం సరిహద్దుల విషయంలో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో కరేటి భీముడు తనను అకారణంగా కొట్టి గాయపరిచాడని రమావేది పోలీసులకు ఫిర్యాదు చేయడంతో అప్పటి ఎస్ఐ మణికుమార్ కేసు నమోదు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి కోర్టు ముందు హాజరు పరిచి దర్యాప్తును పూర్తి చేసి ఛార్జిషీట్‌ను కోర్టులో ఫైల్ చేశారు. ఈ కేసులో ఎపిపి ఉదయమణి కోర్టు వారి ఎదుట వాదనలను వినిపించారు. దీంతో నేరం రుజువవ్వడంతో జూనియర్ సివిల్ జడ్జి నిందితుడికి రూ.ఐదు వేల జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే మూడు నెలల శిక్ష విధించినట్లు పోలీసులు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

నూజివీడు ఆర్‌జియుకెటిలో వర్క్‌షాప్

ప్రజాశక్తి - నూజివీడు టౌన్

నూజివీడు ఆర్‌జియుకెటిలో ఎలక్ట్రిక్ వెహికిల్ టెక్నాలజీపై రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాపు టెక్‌జైట్-25 పరిధిలో ఇఇఇ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఇఇఇ హెచ్ఒడి పి.శ్రావణి కనక కుమారి మాట్లాడుతూ వర్క్ షాప్ ద్వారా కనీసం నాలుగు స్టార్టప్‌లను తాము ఆశిస్తున్నామని విద్యార్థులతో అన్నారు. విద్యార్థులకు ప్రాక్టికల్ అనుభవం అందించేందుకు టెక్నికల్ ట్రైనర్ ఎన్.దినేష్, సీనియర్ టెక్నికల్ ట్రైనర్ ఎస్.దేవికిరణ్ వర్క్ షాపును నాలుగు ముఖ్య సెషన్లుగా విభజించారు.

పారిశుధ్య కార్మికులకు దుస్తులు అందజేత

ప్రజాశక్తి - ముసునూరు

గత నెల 25వ తేదీ నుంచి 28 వరకు జరిగిన బలివే మహాశివరాత్రి ఉత్సవాల్లో యాత్రికులకు పారిశుధ్య రీత్యా ఎటువంటి ఇబ్బందులు లేకుండా పారిశుధ్య కార్మికులు అంకితభావంతో పని చేశారని బలివే సర్పంచి, వైస్ సర్పంచి కాట్రు రామస్వామి అన్నారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను అభినందిస్తూ సోమవారం నూతన వస్త్రాలు అందించారు. ఈ సందర్భంగా సర్పంచి, వైస్ సర్పంచి మాట్లాడుతూ డిపిఒ సుందరి ఆదేశాల మేరకు పారిశుధ్య సిబ్బందితో ఎప్పటికప్పుడు పారిశుధ్య నిర్వహణలో భాగంగా చెత్త తొలగించారన్నారు. ఉత్సవాలు ఎటువంటి ఆటంకం లేకుండా నిర్వహించేందుకు సహకరించిన గ్రామపంచాయతీ కార్యదర్శి కె.ధర్మావతి, ఎం.నీరజ, నాగబాబు, షర్మిల, ఆరేపలి వెంకటేశ్వరరావు, శ్రీనివాస్ చౌదరి, సురేష్‌లను అభినందించారు.

ఎంపిడిఒ కార్యాలయంలో చలివేంద్రం ప్రారంభం

చాట్రాయి : ఎండలు పెరుగుతున్న నేపథ్యంలో ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చే ప్రజలకు దాహం తీర్చేందుకు కార్యాలయంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని ఎంపిడిఒ విజయలక్ష్మి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ సీతారామారావు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, జూనియర్ అసిస్టెంట్ నవ్య, అటెండర్లు వెంకటేశ్వరరావు, రాజు, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్‌పై ప్రత్యేక అవగాహన

ఏలూరు స్పోర్ట్స్ : నగరంలోని సిఆర్ఆర్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సోమవారం స్కూల్ ఆవరణలో హెల్మెట్‌పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ప్రమాదాలను తగ్గించేందుకు హెల్మెట్లను వినియోగించండి, సురక్షిత ప్రయాణం కోసం హెల్మెట్ ధరించండి, హెల్మెట్ ప్రాణాలను కాపాడే కవచం, మీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి వంటి ప్లకార్డులను విద్యార్థులు ప్రదర్శించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి - ఆగిరిపల్లి

ఉన్నతాధికారుల ఆదేశానుసారం మహిళా దినోత్స వేడుకలను పురస్కరించుకుని సోమవారం ఆగిరిపల్లి జెడ్‌పి హైస్కూల్‌లో విద్యార్థులకు పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు ఆగిరిపల్లి ఎస్ఐ కె.శుభశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాస రచన పోటీల్లో మహిళల రక్షణ కోసం అభయ రక్షకదళ సభ్యులు చేపట్టే సేవలు, అత్యవసర సమయంలో పోలీసులను సంప్రదించడానికి 100, 112 హెల్ప్‌లైన్ నెంబర్ల ఉపయోగాల గురించి వ్యాసరచన పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించినట్లు తెలిపారు.

నూజివీడు టౌన్ : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్‌లో మహిళా దినోత్సవం వారోత్సవాలను పురస్కరించుకుని వ్యాసరచన పోటీలు పట్టణ సిఐ సత్యశ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీల్లో సమాజంలో మహిళ స్థానం, మహిళ శక్తికరణ, మహిళా భద్రత, మన భద్రత వంటి ముఖ్యమైన అంశాలపై విద్యార్థినులు తమ అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ప్రతిభ కనబరిచిన వారికి ప్రత్యేక బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పట్టణ సిఐ సత్య శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళ పాత్ర అమూల్యమైందన్నారు. మహిళ భద్రతపై అవగాహన పెంచుకోవటం, సమాజంలో స్వయం స్థాపన సంపాదించడం చాలా అవసరమన్నారు. స్కూలు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పోలీసులు, ఇతరులు విద్యార్థినులకు ప్రోత్సాహం అందించారు.

చాట్రాయి : చాట్రాయి పోలీస్ స్టేషన్ పరిధిలో వికాస్ హై స్కూల్‌లో విద్యార్థులకు ఎస్ఐ రామకృష్ణ వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఎస్‌పి కె.ప్రతాప్ శివ కిషోర్ ఆదేశాలపై నూజివీడు డిఎస్‌పి కెవివిఎన్‌వి.ప్రసాద్ మార్గదర్శకంలో, నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె..రామకృష్ణ ఆధ్వర్యంలో చాట్రాయి ఎస్ఐ రామకృష్ణ సమన్వయంతో చాట్రాయి వికాస్ హైస్కూల్ ప్రాంగణంలో మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని మహిళల సాధికారత, హక్కులు, సమానత్వం వంటి కీలక విషయాలపై తమ అభిప్రాయాలను వ్యాస రూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థులకు మహిళా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించి, సమాజంలో మహిళల పాత్ర, రక్షణ, హక్కుల గురించి అవగాహన కల్పించడమే ఈ పోటీల ముఖ్య ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు మహిళల రక్షణ కోసం అభయ మహిళా రక్షక దళ సభ్యుల సేవలు ఉపయోగించడం, అత్యవసర సమయంలో పోలీసులను సంప్రదించడానికి 100, 112 హెల్ప్ లైన్ నెంబరు వంటి విషయాలపై వ్యాసరచన పోటీలను నిర్వహించారు. పోలీస్ అధికారులు ఈ పోటీల విజేతలకు ప్రత్యేక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, చాట్రాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

అనారోగ్య బాధితులకు 'మానవత' ఆర్థిక సాయం

ప్రజాశక్తి - పోలవరం

అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న బాధితులకు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు సోమవారం ఆర్థిక సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. మండలంలోని వింజరం పంచాయతీ బొడిగూడెం గ్రామానికి చెందిన కొక్కెర గాంధీ, కలుము పండమ్మ కొన్ని సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతున్నారు. కనీసం నడవలేని పరిస్థితుల్లో ఉన్నారు. వీరికి ఎలాంటి ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. సమాచరం తెలుసుకున్న మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు కొంత ఆర్థిక సాయం చేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఒక్కొకరికి రూ.ఐదు వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. మానవత స్వచ్ఛంద సంస్థ మండల ఛైర్మన్ కొమ్మిశెట్టి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఎన్.రామచంద్రారెడ్డి 2004లో ఈ సంస్థను ప్రారంభించినట్లు తెలిపారు. ఆయన ఆశయాల మేరకు జాతి, మత, కుల ప్రాంతీయ బేధాలు లేకుండా అందరికీ సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల నరసింహమూర్తి, చిలక రాంబాబు, మూలెం వెంకన్న బాబు, వింజరం పంచాయతీ ప్రెసిడెంట్ కొక్కెర వెంకటలక్ష్మి, సున్నం ప్రసాద్, టిఎఎస్ వాణి హై స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

టి.నరసాపురం : బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని టి.నరసాపురం ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎం.లక్ష్మి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలతో బాల్య వివాహాల నిర్మూలనపై సోమవారం ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా లక్ష్మి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు మార్చి ఒకటో తేదీ నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. బాలికలు, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలు, శిక్షలు, చట్టాలపై అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు. గుడ్, బ్యాడ్ టచ్ గురించి వివరించినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఝాన్సీ, పద్మ, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నిబద్ధత, నిజాయితీ ఉన్న యువనేత శ్యామ్‌చంద్రశేషు

ఎంఎల్‌సి ఇవ్వాలని అధిష్టానాన్ని కోరుతున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి - చింతలపూడి

ముఖ్యమంత్రి చంద్రబాబుపై అభిమానంతో ఆయన విజన్ నచ్చి యువ బిసి నేత డాక్టర్ దాసరి శ్యామ్‌చంద్రశేషు రాజకీయాల్లోకి వచ్చారని, సామాన్య కుటుంబం నుంచి వచ్చిన ఆయన ప్రజల సమస్యపై అలుపెరగని గళం వినిపిస్తూ, రాజకీయమంటే వ్యాపారం కాదని, బాధ్యత అని నేటి యువకులకు ఆదర్శంగా నిలుస్తున్నారని టిడిపి మండల ప్రధాన కార్యదర్శి కొండ్రు దేవా, నాయీ బ్రాహ్మణ సాధికార కమిటీ జిల్లా అధ్యక్షులు కొప్పెర్ల నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా వారు ప్రజాశక్తితో మాట్లాడుతూ యువ బిసి కోటాలో ఉన్నత విద్యావంతుడు, పార్టీ పట్ల అపారమైన విశ్వాసం, విధేయత ఉన్న యువనేత డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషుకు ఎంఎల్‌సి ఇవ్వాలని బిసిలే కాకుండా ప్రతిఒక్కరూ కోరుకుంటున్నారన్నారు. అవకాశమిస్తే మెట్ట ప్రాంతంలో మరొక 30 ఏళ్ల పాటు పార్టీకి కార్యకర్తలు తిరుగులేని విధంగా పని చేస్తారని చెప్పారు. సామాన్య కార్యకర్తలకు ఏ సమయంలోనైనా అందుబాటులో ఉండి వారి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తారనే మంచి పేరు కార్యకర్తల్లో ఉందన్నారు. విద్యార్థి దశ నుంచి విద్యార్థి నాయకుడిగా తన ప్రస్థానాని మొదలుపెట్టి ఆంధ్రా యూనివర్సిటీలో న్యాయశాస్త్రం లో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పిహెచ్‌డి) చేసిన ఉన్నత విద్యావంతుడన్నారు. ఆంధ్రా యూనివర్సిటీలో విద్యార్థి సంఘ అధ్యక్షుడిగా పనిచేసి అందరితో ఔరా అనిపించుకుని తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ రాష్ట్ర, జాతీయ కమిటీలో సుదీర్ఘంగా సేవలందించి టిడిపి అధినేత చంద్రబాబుతో అనేకమార్లు శభాష్ అనిపించుకున్నారన్నారు. టిడిపి రాష్ట్ర మెయిన్ కమిటీలో రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశారన్నారు. టిడిపిలో కీలకమైన రాష్ట్ర అధికార ప్రతినిధిగా నేటి వరకు అత్యంత విజయవంతంగా విధులు నిర్వర్తించారన్నారు. వరుసగా నాలుగు మహానాడుల్లో తన స్పీచ్‌లతో అదరగొట్టి అందరితో శభాష్ అనిపించుకున్నారన్నారు. పార్టీ అధినేత 2013లో ఢిల్లీలో చేసిన దీక్షకు చింతలపూడి నియోజకవర్గం నుంచి ఆ రోజుల్లో వంద మందితో ప్రత్యేక రైలులో వెళ్లి మద్దతు తెలిపారన్నారు. జిల్లాలో ఆర్‌టిసి ట్రైనింగ్ కో-ఆర్డినేటర్‌గా, మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమ కన్వీనర్‌గా జయహో బిసి కార్యక్రమం రాష్ట్రంలోనే మొదటిసారిగా నిర్వహించారన్నారు. మైలవరం నియోజకవర్గ పరిశీలకునిగా పనిచేశారన్నారు. ఆ రోజుల్లో రాష్ట్రంలో గెలిచిన కేవలం రెండు మున్సిపాలిటీలో కొండపల్లి ఒకటి అని, ఆ విజయంలో కీలకపాత్ర పోషించారని తెలిపారు. తణుకు నియోజకవర్గ పరిశీలకునిగా పనిచేసి అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో ఆరో అత్యధిక మెజార్టీ రావడంలో కృషి చేశారన్నారు. బస్సు చైతన్య యాత్రలకు జోనల్ కో-ఆర్డినేటర్‌గా రెండు జిల్లాల్లో పర్యటించారన్నారు. ఇప్పుడు ఎంఎల్‌సి ఎన్నికల కోసం ఇటు చింతలపూడిలో అటు తణుకులో విస్తృతంగా పర్యటిస్తూ పనిచేస్తూ కూటమి గెలుపు కోసం అవిశ్రాంతంగా పని చేస్తున్నారన్నారు. నర్సాపురం పార్లమెంటు పరిధిలో 11 మందికి పదవులు వచ్చాయని, కాని ఏలూరు పార్లమెంటు పరిధిలో కేవలం రెండు పదవులు మాత్రమే ఉన్నాయన్నారు. బిసిల్లో బలమైన రెండు సామాజిక తరగతుల్లో ఒకటి అయిన యాదవ సామాజిక తరగతికి ఒక ఎంపీ, ఒక మంత్రి పదవి వచ్చాయని చెప్పారు. ప్రతి నియోజకవర్గంలో 25 వేల ఓట్లను కలిగి ఉన్న గౌడ సామాజిక తరగతికి ఒక నామినేటెడ్ పదవి కాని, ఒక ఎంఎల్‌ఎ, ఎంపీ లేదా ఎంఎల్‌సి పదవి ఇవ్వాలని కోరారు. పార్టీలో సుదీర్ఘ అనుభవం, నిబద్ధత, నిజాయితీ ఉన్న శేషు వంటి యువనేతకు ఎంఎల్‌సి ఇవ్వాలని తెలుగు దేశం పార్టీ అధిష్టానాన్ని కోరుతున్నట్లు తెలిపారు.

2019 నుంచి 2024 వరకు వైసిపిపై తన గళం వినిపించారు. ప్రజల సమస్యలపై అప్పటి అధికార పార్టీ తీరును ఎండగట్టారు. చింతలపూడి ఎత్తిపోతల రైతుల సమస్యలపై పోరాటం చేశారు. చింతలపూడి డాక్టర్ బిఆర్.గురుకుల పాఠశాల పూర్తవ్వటానికి ఆయన పోరాటం తోడ్పాటు అందించిందన్నారు. మెట్ట ప్రాంతంలో బలమైన గొంతుకకు పదవి ఇస్తే కార్యకర్తలు ఇంకా బలంగా పనిచేయడమే కాకుండా 2029 ఎన్నికల్లో చింతలపూడి నియోజకవర్గమే కాకుండా జిల్లాలో టిడిపి గెలుపే లక్ష్యంగా పనిచేస్తారని తెలిపారు. శ్యామ్‌చంద్రశేషుకు ఎంఎల్‌సి కేటాయించాలని అధిష్టానాన్ని కోరుతున్నామని తెలిపారు.

BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL, CHENNAI
SOLE ARBITRATOR: SRI. M.MOHIDEEN PITCHAI, M.Sc., B.L.,
(District and Sessions Judge - Retd. Door No.323/157, First Floor, LinghiChetty Street, Parrys, Chennai-600001.)
Arbitration Case No.3/RJY/2024

M/s. Shriram Finance Ltd,
Represented by its G.P.A. Holder
Mr. S. Subrahmanyeswara Rao .....**Claimant**
And
1) M/s. SAI SRI AUTO & FINANCE CONSULTANTS being represented by its Managing Partner, Mr.N.Udayakrishna, Office Address: Uppuramarao street, Besides Bharat Petroleum Bunk, Near Fire Station, ELURU, W.G.DIST, A.P.,
2) Mr. N.Udayakrishna, Office Address: Uppuramarao street, Besides Bharat Petroleum Bunk, Near Fire Station, ELURU, W.G.DIST, A.P.,
3) Mr. N.Udayakrishna, Resident of Sri Sai Balaji Enclave, Flat No.302, Opp. Ramesh Hospital, Mulujutla Vari Street, Power Pet, RR Peta, ELURU, W.G.DIST, A.P., (Presently Residing at) ...**Respondents**

NOTICE OF HEARING TO THE RESPONDENTS

Please take notice that the above named Claimant has filed the above Claim Petition against you for recovery of an amount of Rs. 3,42,11,600/- (Rupees Three Crores Fourty Two Lakhs Eleven thousand and Six Hundred Only).
You are directed to be present before the Sole Arbitrator on 06.03.2025 at 03.30 p.m. either in person or through a pleader without fail. Failing which, the matter will be decided in your absence.

Sri Kasturi Vijai Shailendra
Advocate for Claimant.

BEFORE THE HON'BLE ARBITRAL TRIBUNAL, CHENNAI
SOLE ARBITRATOR: SRI. M.MOHIDEEN PITCHAI, M.Sc., B.L.,
(District and Sessions Judge - Retd. Door No.323/157, First Floor, LinghiChetty Street, Parrys, Chennai-600001.)
Arbitration Case No.2/RJY/2024

M/s. Shriram Finance Ltd,
Represented by its G.P.A. Holder Mr. S. Subrahmanyeswara Rao .....**Claimant**
And
1. M/s. RAJYALAKSHMI AUTO CONSULTANTS being represented by its Managing Partners, 1. Mr.Avutapalli Seetaiah, S/o Subba Rao, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.,. 2. Smt. Avutapalli Nagamani, W/o Seetaiah, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.
2. Mr.Avutapalli Seetaiah, S/o Subba Rao, Dr.No.3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU-534007, W.G.DIST., A.P.
3. Smt. Avutapalli Nagamani, W/o Seetaiah, Dr. No. 3-141, Peddireddy Somaraju Street, Satrampadu, ELURU - 534007, W.G.DIST., A.P. ...**Respondents**

NOTICE OF HEARING TO THE RESPONDENTS

Please take notice that the above named Claimant has filed the above Claim Petition against you for recovery of an amount of Rs. 8,77,59,163/- (Rupees Eight Crore Seventy Seven Lakhs and Fifty Nine thousand and one hundred Sixty Three Only).
You are directed to be present before the Sole Arbitrator on 06.03.2025 at 03.30 p.m. either in person or through a pleader without fail. Failing which, the matter will be decided in your absence.

Sri Kasturi Vijai Shailendra
Advocate for Claimant.

ఆకివీడు నగర పంచాయితీ

ఆర్.ఓ.సి.నెం.77/2024/E1 తేది.04-03-2025

షార్టు టెండరు నోటీసు

ఆకివీడు నగర పంచాయితీ పరిధిలో షార్టు టెండరు నోటీసు నెం.10Akvd/General/2024-25/E1 లోని సాధారణ నిధుల నుండి 1 పని చేయుటకు అంచనా రూ.16.00 లక్షలకు గాను ఇ-ప్రొక్యూరు మెంట్ ద్వారా టెండర్లు తేది. 04-03-2025 నుండి 10-03-2025 వరకు జి.వో.యం.ఎస్.నెం.94 లేదా దాని పై ఇతర అనుబంధ జి.వో.ల ప్రకారం రిజిస్ట్రరు కాంట్రాక్టర్ల నుండి టెండర్లు కోరబడుచున్నవి. మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూరు మెంట్ మార్కెట్ www.tender.apeprocurement.gov.in ద్వారా మున్సిపల్ కమీషనర్, ఆకివీడు నగర పంచాయితీ, పశ్చిమ గోదావరి జిల్లా, (ఫోన్/ఫ్యాక్/సెల్ నెం.08816-252646/ 9642564653) వారిని సంప్రదించగలరు.

సం/- మున్సిపల్ కమీషనర్,
ఆకివీడు నగర పంచాయితీ

గ్రామపంచాయతీ కార్యాలయము, నూగొండపల్లి

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, నూగొండపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ మధ్యాహ్నం 2.00 లకు నూగొండపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 4.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా ట్యాంక్ ఆపరేటర్	3	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుద్ధ్య పనుల నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- శ్రీమతి కందుల మల్లేశ్వరి
సర్పంచ్, నూగొండపల్లి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- శ్రీ ఉమాకాంత్ అమిరినేని
గ్రామపంచాయితీ కార్యదర్శి, నూగొండపల్లి ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, పోతవరప్పాడు

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, పోతవరప్పాడు గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు పోతవరప్పాడు పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు మధ్యాహ్నం 12.30 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా ట్యాంక్ ఆపరేటర్	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుద్ధ్య పనుల నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- శ్రీమతి తోటకూర సత్యవాణి
సర్పంచ్, పోతవరప్పాడు గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- శ్రీ ఉమాకాంత్ అమిరినేని
గ్రామపంచాయితీ కార్యదర్శి, పోతవరప్పాడు ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

గ్రామపంచాయతీ కార్యాలయము, పిన్నమరెడ్డిపల్లి

టెండరు ప్రకటన తేది.03-03-2025

ఏలూరు జిల్లా, ఆగిరిపల్లి మండలం, పిన్నమరెడ్డిపల్లి గ్రామపంచాయతీలో కాంట్రాక్టు లేబరు పద్ధతిపై ఈ క్రింది పనులు నిర్వహించుటకు ది. 01-04-2025వ తేదీ నుండి ది. 31-03-2026 వరకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. ఈ టెండర్లు ది. 10-03-2025వ తేదీ ఉదయం 11.00 లకు పిన్నమరెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శిచే గానీ లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి, అదేరోజు సాయంత్రం 2.00 లకు హాజరైన టెండర్లదారుల సమక్షంలో సీల్డు టెండర్లు తెరవబడును. ప్రభుత్వ నిబంధనలకు లోబడి టెండర్లు దాఖలు చేయవలెను. ఇతర వివరముల కొరకు కార్యాలయం పనిచేయు వేళలయందు పంచాయతీ కార్యదర్శిని అడిగి తెలుసుకొనగలరు.

వ.నెం.	పనిపేరు	సంఖ్య	కాలపరిమితి	ధరావత్తు
1	మంచినీటి సరఫరా నిర్వహణ	2	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-
2	పారిశుద్ధ్యం-ప్రజారోగ్యం నిర్వహణ	1	1-4-2025 నుండి 31-3-2026 వరకు	500/-

నోట్: 1) గతంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును. 2) పంచాయితీ నిధులు, నిల్వలను బట్టి పేమెంట్ చెల్లించబడును. 3) ఎలక్ట్రీషియన్ పని కొరకు దరఖాస్తు చేసుకొన్న వారు సంబంధిత ప్రావీణ్యతా ధ్రువీకరణ పత్రంను సమర్పించవలెను. 4) టెండర్లను స్వీకరించుటకు లేదా తిరస్కరించుటకు పంచాయితీ వారికి పూర్తి అధికారము కలదు.

సం/- శ్రీ జాల భూషణం
సర్పంచ్, పిన్నమరెడ్డిపల్లి గ్రామపంచాయితీ, ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

సం/- శ్రీమతి కె. పుణ్యవతి
గ్రామపంచాయితీ కార్యదర్శి, పిన్నమరెడ్డిపల్లి ఆగిరిపల్లి మండలం, ఏలూరు జిల్లా.

పాఠశాలకు పూర్వ విద్యార్థుల వితరణ

చింతలపూడి : విద్యార్థులు కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి రావాలని యర్రగుంటపల్లి శ్రీ పొట్టి మాణిక్యం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు అప్పిరెడ్డి రాము అన్నారు. పాఠశాలలో 1986-91 సంవత్సరం విద్యార్థులు పాఠశాలకు ఒక కంప్యూటర్, రెండు బీరువాలు అందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకు రావటం ఆనందంగా ఉందన్నారు.

బాలయోగి వర్ధంతి

చింతలపూడి : పార్లమెంట్ మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి కార్యక్రమం చింతలపూడిలో టిడిపి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగభూషణం, చింతలపూడి నియోజకవర్గ నాయకులు మారుమూడి థామస్ మాట్లాడుతూ బాలయోగి ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారన్నారు. ఆయన పేద కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదువుకుని తొలి దళిత లోక్ సభ స్పీకర్‌గా పనిచేశారన్నారు. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి టౌన్ ఎస్‌సి సెల్ కార్యదర్శి బోడా సాగర్, పీక నాగేంద్ర, కందికొండ రాజు, సరిపల్లి రాజేష్ పాల్గొన్నారు.

దస్తావేజులు పోయినవి

పశ్చిమ గోదావరి జిల్లా, పెంటపాడు మండలం, పరిమెళ్ళ గ్రామ కాపురస్తులైన కిలపర్తి సత్యవతి, భర్త: వీర్రాజు అను నేను నా యొక్క దస్తావేజులు (SRO పెంటపాడు) గణపవరం SBI సెంటర్లో జిరాక్స్ తీయించుకుని మా ఇంటికి వచ్చే మార్గ మధ్యలో ఒరిజినల్ దస్తావేజు నెంబర్లు 1) 1132/1986 ఒరిజినల్ దస్తావేజు మరియు జిరాక్స్ తో సహా కవర్లో పెట్టుకుని బండికి తగిలించి వెళ్లే మార్గ మధ్యలో ఎక్కడ పడిపోయిందో తెలియదు. ఎంత వెతికిన దొరకలేదు. దొరికినవారు ఈ క్రింది నెంబర్‌కు తెలియజేయగలరు.

కిలపర్తి సత్యవతి
భర్త : వీర్రాజు
పరిమెళ్ళ గ్రామం,
పెంటపాడు మండలం, ప.గో.జిల్లా
సెల్: 99633 64777

మహారాజశ్రీ అడిషినల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో
I.A. No. 32/2022 In O.S. No. 5/2022

Between:
1. మెతుకుమల్లి రామతులసీ ...Petitioner
మరియు
2. సిరంగి దానయ్య అండ్ అదర్స్ ...Respondent

పై నెంబరు దావాలో 5వ ప్రతివాదికి LRS అయిన R6 సముద్రాల మహేశ్వరి, W/o Late లీలా మహేశ్వరరావు R/o D/N. 8-31/17 R.R పేట, ఏలూరు, ఏలూరు జిల్లా.
R7 సముద్రాల రాజేష్
S/o Late లీలా మహేశ్వరరావు
R/o D/N. 8-31/17 R.R పేట,
ఏలూరు, ఏలూరు జిల్లా.

ప్రతివాదులు అయిన మీరు నోటీసులు అమలు కొరకు పై కోర్టు వారి ఎదుట **ది. 18-03-2025 తేదిన ఉదయం 10:30 ని॥లకు** స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరయి మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేని యెడల పై నంబరు దావాలో మీ పరోక్షము విచారించబడును.
(పై కోర్టు ఉత్తర్వుల ప్రకారం)

N.Y.V. ప్రసాద్
N. రాముడు
అడ్వకేట్స్
ఏలూరు

ఏలూరు
ది. 03-03-2025

In The Court of The 1st Additional Civil Judge (Junior Division) Tanuku
E.P.No. 54/2021 in O.S.No. 128/2019

Between:
Plaintiff/DHR: Gadey Venkata Ratnam
And
Defendant/J.D.R:
Pachipulusu Ramalingeswara Rao
Satya Sri Durga Fancy Stores,
Near Venkateswara Theatre
by the side of Bangalore Iyengar Bakery,
Tanuku.

పై నెంబరు గల E.P. లో Order 21 Rule 54(A) Sale Notice and Rule 66 Notice JDR తీసుకొనకుండా Evade చేయుచున్నందున **ది. 13-3-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** J.D.R పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపని యెడల పరోక్షమందు తీర్మానించబడి వేలం ఆర్డరు వేయుదురు.

D. RADHA B.A.B.L.,
Advocate,
Tanuku, W.G.Dt. (AP)
Ph; 222083

Tanuku
Dt. 03-03-2025

In The Court Of The 1st Additional Civil Judge (Junior Division) Tanuku
O.S.No. 120/2018 in E.P.No. 45/2019

Between:
Plaintiff/DHR`s: Sarakadam Venkata Satya Surya narayana (Died) and others
And
Defendant/J.D.R`s: Sathi Venkata Satyanarayana Reddy (Died) and others
4th J.D.R:
Sathi Prasanth Rami Reddy,
S/o Late. Venkata Satyanarayana Reddy,
Residing at Door No. 4-25, Reddy Street,
Attili, Attili Mandal.

పై నెంబరు గల E.P. లో Order 21 Rule 54(A) Sale Notice and Rule 66 Notice తీసుకొనకుండా 4th J.D.R అయిన Sathi Prasanth Rami Reddy Evade చేయుచున్నందున **ది. 13-3-2025వ తేదీన ఉదయం గం. 10-30 ని.లకు** 4th J.D.R పై కోర్టు వారి ఎదుట హాజరై అభ్యంతరములు తెలుపని యెడల పరోక్షమందు తీర్మానించబడి వేలం ఆర్డరు వేయుదురు.

D. RADHA, B.A.B.L.,
Advocate,
Tanuku, W.G.Dt. (AP)
Ph; 222083

Tanuku
Dt. 03-03-2025